
ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణత



- ఖమ్మం జిల్లాలో లో ప్రథమ సంవత్సరంలో 71.15శాతం, ద్వితీయంలో 77.60 శాతం..
- రాష్ట్రంలో మూడు, ఐదు స్థానాలు కైవసం
- గడిచిన ఐదేళ్లలో ఈ యేడాదే అత్యధికం
- భద్రాద్రి జిల్లాలో ఫస్టియర్‌లో 62.44శాతం సెకండియర్‌లో 72.43శాతం
- రాష్ట్రంలో పది, తొమ్మిది స్థానాలు కైవసం
- ఎప్పటిలాగే ఈ యేడాది బాలికలదే పై చేయి

ఖమ్మం/ కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో ఖ్యాతిని ఇనుమడింపజేశా రు. ఖమ్మం జిల్లాలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఉత్తీర్ణత శాతంలో జనరల్ కేటగిరీలో రాష్ట్రంలో తృతీయస్థానంలో నిలవగా, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఐదోస్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం జనరల్ కేటగిరిలో మొత్తం 15,584 మంది విద్యార్థులకుగాను 11,088 (71.15 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 14,876 మంది విద్యార్థులకుగాను 11,557(77.60 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులలో ప్రథమ సంవత్సరంలో 2,253 మంది (మిగతా 6వ పేజీలో)

బాబోయ్ .. ఎండలు!



- మండుతున్న భానుడు , జోరుగా వడగాలులు
- సూర్యప్రతాపంతో జనం పరేషాన్
- ఎర్రుపాలెం, అశ్వాపురంలో అత్యధికంగా 42.9డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- మే నెలలో మరింత తీవ్రం కానున్న ఎండలు

ఖమ్మం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): వేసవికాలం రోహిణి కార్తె రాకముందే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు మండే ఎండలతో జనం తల్లడిల్లుతున్నారు. మే నెల,రాకముందే జిల్లాలో ఎండలు భగ్గుమంటున్నాయి. ఇటీవల అకాలవర్షాలతో కొంత వాతావరణం చల్లబడినట్టు కనిపించినా వర్షాలు తగ్గిన తర్వాత గత రెండురోజులుగా ఉబ్బతో కూడిన ఎండలు ఇబ్బందిపెట్టగా మంగళవారం ఉమ్మడి జిల్లాలో భానుడు ప్రతాపం చూపించాడు వడగాల్పులతో (మిగతా 6వ పేజీలో)

సివిల్స్‌లో చరణ్ సత్తా



- జాతీయ స్థాయిలో 231వ ర్యాంకు కైవసం
- ఏడాదికి రూ.36లక్షల వేతనం వదులుకొని సివిల్స్ వైపు..

చింతకాని, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఏడాదికి రూ.36లక్షల వేతనం వదులుకొని ఓ యువకుడు సివిల్స్‌లో ర్యాంకు సాధించటమే లక్ష్యం పెట్టుకొని రెండో ప్రయత్నంలోనే సివిల్స్‌లో 231వ ర్యాంకు సాధించాడు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి గ్రామానికి చెందిన నర్సంశెట్టి హరినాథ్‌బాబు, నాగమణి దంపతుల రెండో కుమారుడు చరణ్ ఐఐటీ ముంబైలో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఓ పెద్ద ప్రైవేట్ కంపెనీలో ఏడాదికి రూ.36లక్షల వేతనంతో ఉద్యోగం సాధించాడు. అయితే చిన్ననాటి నుంచి ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్న చరణ్ రూ.36లక్షల వేతనాన్ని వదులుకొని సివిల్స్‌వైపు వెళ్లాడు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా స్వతహాగా చదువుతూ రెండో ప్రయత్నంలో 231వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు అర్హత పొందాడు. చరణ్ తండ్రి హరినాథ్‌బాబు ఓ ప్రైవేట్ కంపెనీలో ఇంజనీర్‌గా, తల్లి నాగమణి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. సివిల్స్‌లో 231వ ర్యాంకు సాధించిన చరణ్‌ను తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.





గంజాయి చాక్లెట్ల అమ్మకం

- నిందితుడితో పాటు 26 ప్యాకెట్ల స్వాధీనం 6
- గుర్రాలపాడులో కలకలం



ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- మేడేపల్లిలో కొనుగోలు కేంద్రాల తనిఖీ

ముదిగొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో అలసత్వం వహించకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ముదిగొండ మండలం మేడేపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. మిల్లర్లు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టొద్దని అలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24గంటల్లో (మిగతా 6వ పేజీలో)


నేడు మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన సాయంత్రం 5.30గంటలకు హస్నాబాద్ వెళ్లి అక్కడ సైడ్‌డ్రెయిన్లకు శంకుస్థాపన చేస్తారు. ఆరు గంటలకు ఏలువారి గూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. 7గంటలకు ఖమ్మంలో తన ఇంటికి వచ్చి రాత్రి 7.45కి ఎస్సార్ గార్డెన్స్‌లో ఓ వివాహ వేడుకకు హాజరవుతారు. 8.45కి చిన్నకోరుకొండి వెళ్లి అక్కడ ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 10గంటలకు ఇంటికి చేరుకుంటారు.

కార్పొరేషన్‌గా కొత్తగూడెం

- గెజిట్ జారీ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ 6



న్యూ విజన్ విజయ దుందుభి

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించి, రాష్ట్రస్థాయి టాప్ మార్కులు


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సాధించి , ఐ.ఐ.టి, మెయిన్స్ అడ్వాన్స్, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తమ ఆధిపత్యాన్ని సాధించిందని న్యూ విజన్ విద్యాసంస్థల ఛైర్మన్ సి. హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. జూనియర్ ఎంపి.సి. విభాగం నుంచి 470 మార్కులకు గాను కె. నెహాశ్రీ 468, ఎస్. సిరినంజన 467, డి. శ్రీ జయదీప్ కుమార్ , సిహెచ్. ఆదిత్య శ్రీవాత్సవ, కె. రూపిక, జి. రిషిక్ తేజ, బి. శ్రీకరణ్, ఎండి. అస్లాం హంజా, టి. మన్విత తేజు, ఆర్. సిరి చందన, ఎం. గీతికలు 467 మార్కులు సాధించారు. బైపీసీ నుంచి 75 మంది విద్యార్థులు 440 మార్కులకు ఎండి. ఇనాస్ 436, టి. గోయతి 435, కె. గుణశేషు 434, బి. శవాంక్ 434 వంటి మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగం నుంచి 500ల మంది విద్యార్థులకు గాను 1000 మార్కులకు జి.లలనిక993, జి. రిషిత 993, సిహెచ్ నిషిత 993, ఈ. వేద సంహిత 993, బైపీసీ నుంచి రూపశ్రీ 993, ఆర్ శీతల్ 992, పి. సంహిత 991 వంటటి అత్యుత్త మ మార్కులు సాధించారని తెలిపారు.

రాష్ట్రస్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుంచి 63 మంది విద్యార్థులు, జూనియర్ బై.పి.సి. విభాగం నుంచి 16 మంది విద్యార్థులు, సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుంచి 49 మంది విద్యార్థులు, సీనియర్ బై.పి.సి. విభాగం నుంచి 20 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో సీనియర్ ఎంపీసీ, బైపీసీ విభాగం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు 980 మార్కులు పైగా సాధించారని, అదే విధంగా జూనియర్ ఎం.పి.సి. విభాగం నుంచి 460 మందికి, జూనియర్ బై.పి.సి. విభాగంలో 430 మార్కులు పైగా సాధించటం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల ఛైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకడమిక్ డైరక్టర్ సి.హెచ్. కార్తిక్, డైరక్టర్ గోపిచంద్‌లు అభినంధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

శ్రీచైతన్య ఫలితాల రికార్డ్


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ విభాగంలో కె. మణి కీర్తి 994, ఎస్. సాకేత్ 994, కె. సాయి రూప 994, ఎ. సాయితేజ, వి. భార్గవి, ఇ. కీర్తి, కె. తేజశ్రీఎస్. వినీల 993, ఎండి. సునైనా తబాస్సుమ, పి. హరిణి 992, ఏ. జ్యోస్నా, ఎం మనీషా 991, వై. కావ్య 990, కె. సాయి జశ్వంత్, ఎండి. శ్రిమా, వి. లియోరా, వి. ప్రియాంక, కె. కీర్తన, కె. హసిని 988 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీలో టి.నాగతేజ, ఎం. నాగ హస్మిని, పి. మోక్షిత, ఎస్. నాగ స్వాతి, జి. భావన, బి. వర్షిత, జీరా మేహక్ 468 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపీసీలో కె. జ్యోస్నా438, జి. ధరహాసిని , బి. స్వేత, జి. విజయాంజలి, ఎస్. హర్షిత 437, ఎన్. ఆకాంక్ష, బి. అపూర్వ, జి. జాన్ విశిష్ట, డి. మిన్వి అక్షయ, బి. తేజస్వని, జి. రామ తులసి, వి. ప్రసన్నలు 436, జూనియర్ ఎంఈసీలో ఎస్. వల్లి వాగ్దేవి 492, ఎండి. ఆయేస కషప్ 491 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపీసీలో 406 మంది 467 కు పైగా మార్కులు, జూనియర్ బైపీసీలో 44 మందికి 430 కి పైగా మార్కులు, సీనియర్ ఎంపీసీలో 235 మందికి 980కి పైగా మార్కులు, జీనియర్ బైపీసీలో 28 మందికి 980కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ వలన అ త్యుత్తమ మార్కులు సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, డిజిఎంలు, ఏజీఎంలు సిహెచ్ బ్రహ్మం పాల్గొన్నారు.

హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ జూనియర్ కళాశాల యాజమాన్యం తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికిగానూ తమ కళాశాల నుంచి మొదటి సంవత్సర విద్యార్థులు 133 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 102మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ నుంచి ఎ శ్రీకళ 467, ఎ యామిని 466, జి. ప్రణతి 466, ఎం. సిరి శాన్వి 466, కె. రుచిత 466, జి. కౌసల్య 465, జి. పూజిత 465, జి. నమిత్ 464, ఓ. అభిరామ చరణ్ 464, అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలిపారు. గణితం 1ఎలో 19 మంది, గణితం 1బిలో 38 మంది, భౌతిక శాస్త్రంలో 40 మంది రసాయశాస్త్రంలో 16 మంది విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించారని తెలిపారు. ద్వితియ సంవత్సరం ఎంపిసీ గ్రూప్ నుంచి సీహెచ్. నిఖిల్ , సీహెచ్. నివేదిత, పి. హారిణి 990, పి. వెంకట కౌషిక్ 985, సీహెచ్. జీవన తేజశ్రీ 984, కె. భవన్ 984, ఎన్. జాహ్నవి రెడ్డి 981, ఎ. ప్రవిష్ట చౌదరి 980 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో గణితం 2ఏ లో-30 మంది, గణితం 2బి లో- 10 మంది, వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో 25 మంది వందశాతం మార్కులు, రసాయన శాస్త్రంలో 12 మంది వందశాతం మార్కులు సాధించారన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాడెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డిలు విద్యార్థులను అభినందించి, భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి హవా


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో వరంగల్‌లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరావులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. హాసిని 994, ఎ. ప్రింటిక 993, సాయిసంజన, వై. స్ఫూర్తి 993, టి. చందాన 991ఎస్. సంతోష్‌రెడ్డి 991వంటి మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో బి. జ్యోత్స్న 994, కె. నవ్యశ్రీ 988 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఆర్. భువనకృతి 468, బి.పవిత్ర 468, ఇ.హర్షిత్ 467, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సాయిసాత్విక, వి.రాజిలక్ష్మి, వి. ఎస్.ఎస్ లక్ష్మి, వి.గణేష్, సిహెచ్. సౌమ్యశ్రీ, పి. హర్షవర్ధన్‌లు 467 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో జి. ప్రహర్ష 437, ఎన్. కరణశ్రీ 437, సీహెచ్. ఇందిరా 436, కె.అఖిల్ సాయి 436, ఎండి.అయేషా 436, వంటి మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసీ విభాగంలో ఈ. సహస్రలీల 491, సీఈసీలో ఎం.వర్ష 483 మార్కులు సాధించారని తెలిపారు. సమష్టి కృషితోనే రాష్ట్ర స్థాయి మార్కులు సాధించామని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో స్టెమ్‌స్పార్క్ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో నగరంలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్ శ్రీధర్ రావు, కృష్ణవేణిలు తెలిపారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించటం జరిగిందని అన్నారు. కళాశాలకు చెందిన ఎ. హర్షిత 467, సిహెచ్. హిమజ 466, పి. నాగ సాయి అనిరుద్ వర్మ 466, జి. గాయత్రి 465, వై. శ్రీరామ్ 465, యన్. సిహెచ్. సుషాంక్ 465, బి. బ్రాహ్మని464, వంటటి అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చూపారని తెలిపారు. 450కి పైగా 75 మంది, 30 మందికి 425కు పైగా, 57 మంది విద్యార్థులకు 400ల మార్కులకు పైగా సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య విద్యార్థులు కూడా అసమాన్య ఫలితాలు సాధించగలిగేలా కృషి చేస్తున్నామని అన్నారు. రానున్న అడ్వాన్స్, ఎప్‌సెట్, వంటటి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

రెజొనెన్స్ విజయకేతనం



ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, కె.శ్రీధర్‌రావులు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ. విభాగంలో 470 మార్కులకుగాను డి. హారిక 466, ఇ. తిరుపమ్మ, వి. తన్మయి, ఇ. సరెగమ, వీవీఎస్. వర్షిత, ఎ. వర్షిణి, ఎం. విగ్నేష్, సేక్ అనీఫా, ఎల్. రామోహన్ రెడ్డి, ఎం. మన్విత శ్రీ, ఎం. భవ్యశ్రీ, ఎన్. వివేక్, బి. చరిష్మాలు 465 మార్కులు సాధించారు. 460కి పైగా 102 మంది విద్యార్థులు, 400లకు పైగా మార్కులు సాధించిన వారు 406 మంది. ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో కె. హారిక 436, జి. నిస్సి డెనీల, కె. అదితి 434, బి. దావ్యశ్రీ 432, సిహెచ్ ధన్యత 430, ఎం. ధరణి 428, షేక్. ఫర్హీన్ 427, కె.శ్రీకళ 425, కె. వర్షిత 422 వంటి మార్కులతో పాటు 31 మంది 400ల మార్కులకు పైగా సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం. ప్రేమ్ సాయి, బి. నిహారిక 992, ఎ.లహరి 991, రోహిని 991, చరిష్మా 990, స్వామి సాయి కీర్తన్ 990, తోపాటు 169 మంది 950కి పైగా మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎన్. జాహ్నవి 989, ఎ. జాహ్నవి 981, డి. ఉషాశ్రీ 980, టి. హాసిని 973, సీహెచ్. మణికంట 972 సాధించారు. రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్ కె.శ్రీధర్‌రావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కళాశాల ప్రిన్సిపాల్స్ వి. సతీష్, బాస్కర్ రెడ్డి, శాంతి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో సీవీ రామన్ జయకేతనం



ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాలలో నగరంలోని సీవీ రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని కళా శాల యాజమాన్యం ఆళ్ళ రవికుమార్, పావనిలు తెలిపారు. ఎంపీసీలో కళాశాలకు చెందిన ఆర్. భావన సాయిశ్రీ 993, డి. తరుణ్ కుమార్ 980, ఎం. దివ్య 971, బైపీసీలో ఎస్‌కే సన 991, బి. మానస 991. సీఈసీలో ఎస్. త్రివేణి 916. ప్రథమ సం వత్సరంలో ఆర్ చరణ్ చందు 462, జీ. లక్ష్మీ భవిత 462, బైపీసీలో మనస్వీని 436, బి. సహ శ్రి సెన్ 430, వర్షిత చౌదరి 422, సీఈ సీలో కిరణ్మయి469 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ కే. నరసింహారావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి


ముత్తయ్య(ఫైల్)

తల్లాడ, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): వడదెబ్బకు గురై వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో జరిగింది. మల్లవరం గ్రామానికి చెందిన మేడి ఎర్ర ముత్తయ్య (76) అనే వృద్ధుడు మృతి చెందాడు. ముత్తయ్య కోత దశలో ఉన్న దాళ్వావరిపైరు వద్దకు వెళ్లి వడదెబ్బకు గురై సోమవారం రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న ముత్తయ్యను కుటుంబసభ్యులు తల్లాడలోని ప్రైవేటు ఆస్పత్రికి చేర్పినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ముత్తయ్యకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు.

బాబోయ్.. ఎండలు!

(5వ పేజీ తరువాయి)

ఉష్ణోగ్రత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బదులకు గురయ్యారు. ఒకవైపు ఉబ్బతో ఎండ, మరోవైపు వడగాల్పులు,మండే ఎండల్లో తిరుగుతున్నప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు 40డిగ్రీలకు తక్కువగా ఉన్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా వడగాల్పులతో 42డిగ్రీలు దాటింది. రాబోయే వారంరోజుల్లో 43నుంచి 44డిగ్రీల వరకు నమోదయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది.

మంగళవారం ఎర్రుపాలెం, అశ్వాపురంలో అత్యధికంగా 42.9డిగ్రీలు, ముదిగొండ మండలం ఖానాపురంలో 42.8, నేలకొండపల్లి మండల కేంద్రంలో 42.8, ముదిగొండ మండలం పమ్మి, కామేపల్లి మండలం లింగాలలో 42.7, సింగరేణి మండల కేంద్రంలో 42.7, వైరాలో 42.5, ఖమ్మం నగరంలో 42.4 మధిర, వేంసూరులో 42.3, తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో 42.1, చింతకానిలో 41.8, పెనుబల్లి 41.3, కూసుమంచిలో 41.0, సత్తుపల్లి మండలం గంగారంలో 40.9, కొణిజర్ల మండలం పెద్దగోపతిలో 40.8, తల్లాడ, రఘునాధపాలెం 40.2, చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలో ఎక్కువ మండలాల్లో 40డిగ్రీలపైగా ఉష్ణోగ్రత నమోదుకాగా మిగిలిన మండలాల్లో 39డిగ్రీల వరకు నమోదయింది. కాగా ఉదయం పూటనుంచే కొన్నిచోట్ల ఎండలు తీవ్రంగా ఉండడంతో 30నుంచి35డిగ్రీల వరకు పలు మండలాల్లో ఉష్ణోగ్రత నమోదయింది.

భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో అశ్వాపురంలో 42.9 డిగ్రీలు, కరకగూడెంలో 42.7, పాల్వంచలో 42.6, భద్రాచలంలో 42.5, కొత్తగూడెంలో 42.0, లక్ష్మీదేవిపల్లిలో 42.0, సుజాతనగర్, చుంచుపల్లి 41,7, దుమ్ముగూడెం 41.1, గుండాల 41.1, మణుగూరు 41.9 ఉష్ణోగ్రత నమోదయింది. మిగిలిన మండలాల్లో 39నుంచి 40డిగ్రీల పైగా నమోదయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉదయం నంచి రాత్రి 8గంటల వరకు వడగాల్పుల ప్రభావం ఉంది ఎండలతో బస్సు, రైలు ప్రయాణీకులతో పాటు ఉపాధి, వ్యవసాయకూలీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మధ్యాహ్నం వేళ ఖమ్మంపట్టణంలో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. కొబ్బరిబొండాలు జ్యూస్‌స్టాల్స్ లస్సీ వంటి శీతలపానీయాల షాపుల వద్ద జనం రద్దీ కనిపించింది. ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. ఈవడగాల్పులకు తోడు అక్కడక్కడ గాలిదుమారాలు బీభత్సం సృష్టిస్తున్నాయి.

శ్రీ సి.వి.రామన్ స్టేట్ 2nd ర్యాంక్
IPE-2025
Sr.Inter Bhavana Sai Sr.MPC 993/1000
Sr.BiPC 991/1000 SK. SANA
Sr.BiPC 991 B. MANASA
Sr.MPC 980/1000 D.Tarun Kumar
Sr.MPC 971 M. DIVYA
Sr.CEC 916 S. TRIVENI
JUNIOR INTER
Jr.MPC 462 R. Charan Chandu
Jr.MPC 462 G. Laxmi Bhavitha
Jr.BiPC 436 Manaswini
Jr.BiPC 430 B. Saha Srisen
Jr.BiPC 422 Varshitha Chowdary
Jr.CEC 469 Kiranmai
అడ్మిషన్లు ప్రారంభమైనవి
SRI C.V. RAMAN JUNIOR COLLEGE - KHAMMAM
శ్రీ సి.వి రామన్ జూనియర్ కాలేజి
(Day & Residential)
Contact No. : 7997990141 to 7997990149
సరస్వతి భవన్ వైరా రోడ్, ఖమ్మం. సెల్ : 7997990142
వివేకనంద భవన్ మమత హాస్పిటల్ రోడ్, ఖమ్మం. సెల్ :7997990146
Organ Ads/9848011066

ఇంటర్‌లో పెరిగిన ఉత్తీర్ణత

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులకుగాను 1388(61.61శాతం) ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 2043 మంది విద్యార్థులకుగాను 1439(70.44 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో విద్యార్థులు మొదటి సంవత్సరంలో 65.96 శాతం, రెండో సంవత్సరంలో 65.65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించారు. ఈ విద్యాసంవత్సరంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా 9వ స్థానంలో నిలిచింది.

ఈ యేడాదే అత్యధికం...

ఖమ్మం జిల్లాలో గడిచిన ఐదేళ్ల కాలంలో ఈ యేడాదే నమోదైన ఉత్తీర్ణత శాతం అత్యధికంగా ఉంది. 2020 నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే ఈ యేడాది జనరల్, ఒకేషనల్ కోర్సుల్లోనూ ఖమ్మం జిల్లా విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. 2020లో జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో 66 శాతం, 2022లో 69 శాతం, 2023లో 67 శాతం, 2024లో 63.84 శాతం ఉత్తీర్ణత సాధించగా... ఈ యేడాది ఏకంగా 71.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 2020లో 68శాతం, 2022లో 71 శాతం, 2023లో 74 శాతం, 2024లో 74.20 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈయేడాది 77.60 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల్లాల్లో ఫలితాలు...

ఖమ్మం జిల్లాలో గిరిజన గురుకుల కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 69.86శాతం, ద్వితీయ సంవత్సరంలో 79.92 శాతం)త్తీర్ణత సాధించారు. ఎస్సీ గురుకులాల్లో ప్రథమ సంవత్సరంలో 76.68, ద్వితీయ సంవత్సరంలో 99.06శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో నేలకొండపల్లి బాలికల కళాశాల విద్యార్థిని పి. ధనలక్ష్మీ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం దక్కించుకుంది.

భద్రాద్రిలో ఇంటర్ రెండో సంవత్సరంలో

మొత్తం 72.43శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 79.73శాతం, బాలురు 62.51శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 8,866మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 6,422మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలికలు 5,107మంది విదార్థునులకు గాను 4,072మంది పాసయ్యారు. బాలురు 3759మొత్తం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 2350మంది ఉత్తీర్ణులు అయ్యారు.

ఒకేషనల్ రెండవ సంవత్సరంలో..

మొత్తం 1,787మంది పరీక్షలకు హా జరుకాగా.. 1,377మంది విద్యార్థులు పాసై 77.06 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 763 మంది పరీక్షలు రాయగా 495మంది పాసై 64.88 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 1,024మంది పరీక్షలు రాయగా 882 మంది పాసై 86.13శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో...

మొత్తం 62.44శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 70.94శాతం, బాలురు 50.72 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. మొత్తం 9254మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 5779మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలికలు 5366మంది విదార్థునులకు గాను 3807మంది పాసయ్యారు.

ఒకేషనల్‌లో మొదటి సంవత్సరంలో...

మొత్తం 62.04శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. వీరిలో 46.74బాలురు శాతం పాసవగా.. బాలికలు 73.2శాతం ఉత్తీర్ణులు అయ్యారు.

లబ్ధిదారుల ఎంపిక పారద్శకంగా జరగాలి: పొంగులేటి

ఖమ్మం కలెక్టరేట్/కొత్తగూడెం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్లతో పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నుంచి కలెక్టర్లు ముజమిల్‌ఖాన్, జితేష్ వి.పాటిల్ ఖమ్మ, భద్రాద్రి అదనపు కలెక్టర్లు శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

కార్పొరేషన్‌గా కొత్తగూడెం

● గెజిట్ జారీ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కొత్తగూడెం/కల్లూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయ్యింది. కొత్తగూడేన్ని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం గెజిట్ జారీ చేశారు.

ఖమ్మం జిల్లాలోని కల్లూరు మేజర్ పంచాయతీ మునిసిపాలిటీగా మారింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. గత అసెంబ్లీ సమావేశాల్లో కల్లూరు పంచాయతీని మునిసిపాలిటీగా చేస్తూ బిల్లును ఆమోదించారు.

గంజాయి చాక్లెట్ల అమ్మకం

ఖమ్మం సంక్షేమవిభాగం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఆధునిక కాలానికి తగిన విధంగా గంజాయి అక్రమ వ్యాపారులు తమ వ్యాపార విధానాలను మార్చుకుంటున్నారు. గతంలో పచ్చి గంజాయి నుంచి ఎండు గంజాయి వరకు తరలించారు. అయితే ఎప్పటికప్పుడు ఎక్సైజ్‌శాఖ, పోలీసులు నిందితుల్ని పట్టుకోవటంతో గంజాయి వ్యాపారులు వ్యాపార విధానాలను మార్పులు చేశారు. గంజాయి ముద్దలను అందమైన చాక్లెట్ల ప్యాకెట్లుగా ఏర్పాటు చేస్తున్నారు. ఎవ్వరికి అంతపట్టకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఖమ్మం జిల్లాకు తెప్పించి మారుమూల గ్రామాల్లోను గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఖమ్మం రెండో పట్టణ ఎక్సైజ్ సీఐ బి. చంద్రమోహన్ ఆధ్వర్యంలో గుర్రాలపాడు ప్రాంతంలో బానోత్ హరియ ఇంట్లో తనిఖీలు చేపట్టారు. 5.880 గ్రాముల 26ప్యాకెట్లు గంజాయి చాక్లెట్లు లబించాయి. నిందితుడ్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా ఒడిసా నుంచి రైలు ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు ఎండు గంజాయి చాక్లెట్లు తనకు విక్రయించినట్లు నిందితుడు తెలిపారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ నరేందర్, సిబ్బంది సురేందర్‌కుమార్, ఎస్‌కే మౌలంకర్, బి. గురుప్రసాద్, బి. నర్సింహా, బి. భద్రమ్మ పాల్గొన్నారు. ఎండు గంజాయి చాక్లెట్లు విషయం ఖమ్మంలో సంచలనంగా మారింది.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

(5వ పేజీ తరువాయి)

రైస్‌మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బైక్‌పై ప్రయాణించి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రైతుల ధాన్యంలో నాణ్యతాప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వహణ రిజిస్ట్రర్లు, ధాన్యం తేమశాతం, గన్నీసంచుల వివరాలను పరిశీలించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటుచేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీసంచులు ఎన్ని ఉన్నాయో ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయడం లేదని, లోడ్లు ఎత్తడం లేదని, తాలు పేరుతో ఐదుశాతం కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఏవో వేణు, ఆర్ఐ వహీదాబేగం, రైతులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి KHAMMAM CITY

● ఖమ్మం ● రఘునాథపాలెం
● ఖమ్మం రూరల్
● తిరుమలాయపాలెం
● కూసుమంచి
● నేలకొండపల్లి ● కామేపల్లి

బుధవారం 23 ఏప్రిల్ 2025

ఖమ్మం సిటీ ZONE

పరీక్ష కేంద్రాల తనిఖీ

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఓపెన్ పది, ఇంటర్ పరీక్ష కేంద్రాలను మంగళవారం మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకుడు యన్‌వి. దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని విద్యాశాఖ కార్యాలయంలో పరీక్షల నిర్వాహణ తీరుపై డీఈవో సోమశేఖరశర్మ, కోఆర్డినేటర్ పాపారావుతో సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఉదయం జరిగిన పదోతరగతి పరీక్షకు మొత్తం 257 మందికి 36 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షకు ఉదయం పరీక్షకు 600 మందికి, 58 మంది గైర్హాజయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 147 మందికి 20 మంది గైర్హాజరయ్యారు.

కేఎంసీలో ప్రత్యేక విభాగాల ఏర్పాటుపై కమిషనర్ ఆగ్రహం

- ఎస్టాబ్లిమెంట్‌కు పర్యవేక్షకుల నియామకం



విభజన చేసుకున్న సీ2 ఉద్యోగిని హెచ్చరిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం సంక్షేమవిభాగం, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలు చేసే కార్యాలయాల్లో ఇష్టారీతిగా వ్యవహరిస్తే కుదరదని, ఎవరి అనుమతితో ఛాంబర్లు (ప్రత్యేక విభాగాలు) ఏర్పాటు చేసుకున్నారని కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'విభాగాల్లో అంతర్గత పోరు' కథనంపై కమిషనర్ స్పందించారు. కార్యాలయంలోకి అడుగుపెడుతూనే నేరుగా ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి వెళ్లారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సీ1 ఉద్యోగితో కమిషనర్ మాట్లాడారు. తర్వాత నూతనంగా ఏర్పాటు చేసుకున్న సీ2విభాగానికి కమిషనర్ వెళ్లారు. ఎవరి అనుమతి తీసుకొని ఇలా మార్పులు చేర్పులు చేశారని ప్రశ్నించారు.వెంటనే సీ1విభాగంలోకి ఫర్నీచర్ వెనక్కి తీసుకెళ్లాలని ఆదేశించారు. తిరిగి సీ1కు కమిషనర్ చేరుకొని సీ2 ఎక్కడ ఉండాలో సూచించారు. కమిషనర్ నేరుగా ఉద్యోగుల వద్దకు రావటంతో ఉక్కసారిగా కేఎంసీ కార్యాలయం ఉలిక్కిపాటుకు గురైంది. ఎస్టాబ్లిష్‌మెంట్‌కు సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ కలిగిన పర్యవేక్షకులను నియామకం చేశారు. ఆసరా విభాగం పర్యవేక్షకుడు రవిని ఎస్టాబ్లిమెంట్‌కు కేటాయించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బుచ్చిబాబుకు ఆసరా విభాగం కేటాయించారు. దీంతో కేఎంసీ ఉద్యోగులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

లకారం నుంచి మసీదు వరకు పనులు పరిశీలించిన కమిషనర్

సెప్టెంబరులో వచ్చిన వరదలతో మైదాన ప్రాంతంలోని డివిజన్లు ముంపునకు గురయ్యాయి. మరోసారి అంతకుమించిన వరదలు వచ్చినా తట్టుకునేలా వాగులు వెడల్పు చేశామని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం లకారం నుంచి మసీదు వరకు చేపట్టిన కాల్వ వెడల్పు పనులను కమిషనర్ పరిశీలించారు. నిర్మాణ కొలతలు స్వయంగా లెక్కించారు.

మూడు మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులు

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడు మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ ఉత్త ర్వులు జారీ చేశారుయాయా మండల పరిషత్‌ల ప్రత్యేక అధికారులు బదిలీపై వెళ్లటంతో ఈనియామయం చేశారు. రఘునాథపాలెం మండలానికి జిల్లా మైనార్టీ అధికారి పురంధర్, పెనుబల్లి మండలానికి ల్యాండ్‌సర్వే ఏడీ డి శ్రీనివాసులు, ఎర్రుపాలేనికి అసిస్టెంట్ డైరెక్టర్ స్వర్ణ విజయచంద్రను నియమించారు.

27న చలో వరంగల్

ఖమ్మంలీగల్,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఈనెల27న వరంగల్‌లో నిర్వహిస్తున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభకు న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ పోస్టర్లను జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, కొత్త వెంకటేశ్వరరావు, శేషగిరి, కృష్ణారావు, సుగుణరావు, చింతల రామ్మూర్తి, లలిత మహేష్‌లు పాల్గొన్నారు.

పాడిపశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలి

- సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలి
- అధికారులతో కలెక్టర్ సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, సదరం క్యాంపుల నిర్వహణ, వితంతు పెన్షన్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి సమీక్షించారు. ఇందిరా మహిళాడెయిరీ స్థాపన, పాడిపశువుల యూనిట్లకు లబ్దిదారుల ఎంపిక పూర్తి అయిందని,పాడిపశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు.యూనిట్లను అధికారులు తనిఖీలు చేస్తుండాలన్నారు. వెటర్నరీ డాక్టర్ సేవలు ఇందిరమ్మ డెయిరీకి అందించాలన్నారు. దివ్యాంగుల ధ్రువీకరణ కోసం సదరం క్యాంపులు రెగ్యులర్‌గా నిర్వహించాలన్నారు. సదరం క్యాంపుల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షారైనా, డీఆర్డీవో సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లాబీసీ సంక్షేమ అధికారి జి.జ్యోతి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎల్డీఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద వి-వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంగళవారం ప్రారంభించారు. జిల్లా సహకార అధికారి జి.గంగాధర్, పీఏసీఎస్ అధ్యక్షుడు రావూరి సైదుబాబు, ఉపాధ్యక్షుడు రావెళ్ల శ్రీనివాస్, డైరెక్టర్ మొర్రిమేకల నాగేశ్వరరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్స్, సీనియర్ రిజిస్ట్రార్స్, సంఘం సెక్రటరీ ఐతగాని తిరుపతిరావు సిబ్బంది పాల్గొన్నారు.


ఖమ్మం రైల్వేస్టేషన్‌లో పనులను పరిశీలిస్తున్న ఎంపీ

రైల్వేస్టేషన్ పనులను పరిశీలించిన ఎంపీ

- పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశాలు
- ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా

ఖమ్మం మామిళ్లగూడెం, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం ఖమ్మం రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఆయన ఖమ్మం రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. తొలుత ప్లాట్‌ఫారాలను పరిశీలించారు. ప్రయాణికులు వేచి ఉండే గదిని అక్కడి సౌకర్యాలను పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. ఆ తర్వాత ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఎస్కలేటర్, రెండో ప్లాట్‌ఫారంపై కోచ్ ఇండికేటర్ పనులను మూడో రైల్‌లైన్ పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఎప్పటి వరకు పనులు పూర్తికావచ్చని రైల్వే అధికారులను అడిగారు. పనులను మరింత వేగిరం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట రైల్వే అధికారులు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌ఖాన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులున్నారు. అంతకు ముందు ఆయన ఖమ్మంలోని ఎఫ్‌సీఐ గోదాములను పరిశీలించారు.

మంత్రులను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదు

మేయర్ పునుకొల్లు నీరజ



మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రులను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవితకు లేదని మేయర్ పునుకొల్లు నీరజ హితవు పలికారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేయర్ మాట్లాడారు. కల్వకుంట్ల కవిత సైతం అనేక కుంభకోణాల్లో ముద్దాయిగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన కవిత వచ్చిన పని చూసుకొని తిరిగి వెళ్లాలి కానీ, మంత్రులను విమర్శించటం ఏమిటని ప్రశ్నించారు. పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల్ని మభ్య పెట్టి రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదే అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా నాయకులు పాల్గొన్నారు.

'భూ భారతి'తో రైతులకు ఎంతో మేలు

నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమేష్


సదస్సులో వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి

నేలకొండపల్లి, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భూ భారతి చట్టం 2025 రైతులకు ఎంతో మేలు చేస్తుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. మంగళవారం భైరవునిపల్లి, అజయ్‌తండాల్లో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులను ప్రత్యేకాధికారి రమేష్ పరిశీలించారు. రైతులు ఏ సమస్యలపై దరఖాస్తులిస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి వల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. ధరణిలో ఏమైనా పొరపాట్లు జరిగితే సివిల్ కోర్టుకు వెళ్లటం తప్ప మార్గం లేదన్నారు. కానీ భూభారతిలో తప్పులు జరిగినట్లు రైతులు భావిస్తే అప్పీలు చేసుకునేందులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. తొలుత ఆర్డీఓకు, తర్వాత కలెక్టర్‌కు అనంతరం ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం భూభారతిలో ప్రభుత్వం కల్పించిందన్నారు.కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్వోఆర్ సేవల్లో మార్పులు సులభతరం అవుతాయన్నారు. గ్రామీణ రైతుల భూసమస్యలను పరిష్కారం చేయటంలోభూభారతి చట్టం తోడ్పడుతుందన్నారు కార్యక్రమంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వై ఆలస్యం మధుసూధనరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో వెలాసిటి ప్రభంజనం


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మంఖానాపురంహవేలి,ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో వెలాసిటి విద్యార్థులు స్టేట్‌ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.శృత 468,ఏ.రూపా466, పి.ఉదయ్‌కృష్ణ 466, ఏసింధు464, ఎస్‌కె.పాషా463 సాధించారు.బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను వి.చాందిని 434, సీఈసీలో475/500 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో బి.శ్రావణి 991, ఎండి.సానియా ఫిరోస్ 990, ఎస్‌కె.ఖాసీం బి 987, టి.సంతోష్ 987, ఎస్.మణికంఠ 980, సీనియర్ బైపీసీలో జి.కృష్ణసాయికీర్తి 991, డి.జ్యోత్స్న 978 మార్కులు సాధించారు. విద్యార్థులను ఛైర్మన్‌ప్రిన్సిపాల్ శెట్టి లక్ష్మణ్‌రావు,సెక్రటరీ, కరస్పాండెంట్ మల్లోలురవి, అకడమిక్ డిన్ ఎండీ.యాకూబ్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

న్యాయవాదుల సంతకాల సేకరణ


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ఖమ్మంలీగల్,ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఐలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కోర్టుఆవరణలో సంతకాల సేకరణ జరిగింది.న్యాయవాదుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు విజ్ఞాపన పత్రం ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల సంతకాల సేకరణ మరియు న్యాయవాదుల ఎమండ్‌మెంట్ ముసాయిదా బిల్లు-2025 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఐలు జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి తొండపు వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి గద్దల దిలీప్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులతో పాటు ఐలు కేంద్రకమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

తిరుమలాయపాలెం, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అస్సాంకు చెందిన నాగోల్‌జిల్లా లాల్‌మట్టి గ్రామానికి చెందిన రాజు బస్మాటవి (19) మండలంలోని కొక్కిరేణి గ్రామ సమీపంలో కృష్ణాగ్రానైట్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం పనికొచ్చి సాయంత్రం నుంచి అదృశ్యమయ్యాడు. మంగళవారం ఉదయం గ్రానైట్ సమీపంలోని చావా కృష్ణయ్య చేలో వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు విచారణ చేపడుతున్నారు.

మందులు వాడితే టీబీని తగ్గించొచ్చు

- కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌వో కళావతిబాయి


టీబీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కళావతీబాయి

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీని తగ్గించ వచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతీబాయి అన్నారు. మంగళవారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో టీబీ కేంద్రాన్ని సందర్శించారు. ఓపీ సేవలు, లాబోరేటరీ, పేషంట్ల రిజిస్టర్లను పరిశీలించారు.ఇన్‌పేషంట్లను కలిసి వారి ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా మందులు జాగ్రత్తగా వాడాలని, మందులతో టీబీ పూర్తిగా తగ్గిపోతుందన్నారు. టీబీ వ్యాధిగ్రస్తులు మంచి పోషకాహారం తీసుకోవాలని, నిరాశ చెందకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. కోలుకున్న అనంతరం మద్యం, పొగతాగటం వంటి చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని రోగులకు ఆమె సూచించారు. టీబీ కేంద్రంలో పేషంట్లకు అందిస్తున్న సేవలు, సిబ్బంది వివరాలు జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి వరికూటి సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్‌ను, పీపీ.యూనిట్లను ఆకస్మికంగా పర్యవేక్షించారు. మెడికల్ సూపరింటెండెంట్ ఎల్.కిరణ్, పాథాలజిస్ట్ సందీప్‌తో కలిసి రికార్డులు పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలో పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు.

గిరిజన గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

రఘునాథపాలెం,ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి):రఘునాథపాలెం గిరిజన గురుకుల విద్యార్థులు ఉత్తమప్రతిభ కనబర్చారు.13మంది విద్యార్థులు 900పైగా మార్కులు సాధించారు. ఎంపీసీలో మూడ్ రామ్‌చరణ్ 975 మార్కులు, రమావత్ భానుకుమార్ 974 మార్కులు పొందారు. బైపీసీలో భూక్య భాను ప్రకాష్ 949, ధరావత్ దామోదర్ 946, నూనావత్ కిరణ్ 935, మూడావత్ వర్షయ్ 931 మార్కులు పొందారు.

రఘునాథపాలెం కేజీబీవీలో 95శాతం ఉత్తీర్ణత

రఘునాథపాలెం కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో 95 శాతంమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.జే.అనూష 980 మార్కులు, శ్రీజ975, శ్రీలత973, సాహిత 974 మార్కులు సాదించారు. 90 శాతానికి పైగా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నేలకొండపల్లి, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో గురుకుల బాలికల విద్యార్థినులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో నేలకొండపల్లికి చెందిన పి.ధనలక్ష్మి 470మార్కులకు 468 మార్కులు సాధించింది. కూసుమంచి మండలం మల్లేపల్లికి చెందిన ఎం.ధరణి 465 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రూప 984మార్కులు, గౌతమి కళాశాల విద్యార్థిని నేలకొండపల్లికి చెందిన మల్లెబోయిన శిరీష ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించింది. బోదులబండకు చెందిన షేక్.రహముస్సీసా బేగం 989 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరంలో నేలకొండపల్లికే చెందిన బల్లి మౌనిక 465 మర్కులు సాధించింది.

కమిషనర్‌కు పరిశుభ్రత సిబ్బంది కృతజ్ఞతలు


కమిషనర్‌కు స్వీట్లు అందిస్తున్న కేఎంసీ పరిశుభ్రత సిబ్బంది

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు కార్యాలయం పరిశుభ్రత సిబ్బంది స్వీట్లు అందించి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కాంట్రాక్టు వ్యవస్థ ద్వారా వేతనాలు పంపిణీ జరిగాయి. కాగా గతనెల నుంచి కేఎంసీ నిర్వాహణ మెప్మా ద్వారా చేపట్టారు. ఈక్రమంలో కేఎంసీ అందించే పూర్తి స్థాయిలో వేతనాలు సిబ్బందికి చేరాయి. ఒక్కోసిబ్బందికి రూ.15వేల వరకు వేతనాలు నేరుగా పొందారు. మొదటి వేతనాలు సోమవారం సిబ్బంది ఖాతాలకు జమ కావటంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిసి స్వీట్లు అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్తాద్‌షపీ ఉల్లా, టీఎంసీ గుడిపూడి సుజాతరాణి, ఇతర విభాగాల పర్యవేక్షకులకు సిబ్బంది స్వీట్లు అందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసీ ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణ

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసీ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్.భానుమతి 429, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె. రాకేష్ 968, సీఈసీ విద్యార్థి పి.కార్తీక్ 938, ఎంపీసీ ద్వితఈయ సంవత్సరం విద్యార్థి సతీష్‌కుమార్ 943 అత్యుత్తమ మార్కులు సాధించారని ఛైర్మన్ తెలిపారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్‌చార్జి టి. ఉపేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిరి చైతన్య విజయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న సోమయ్య

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నగరంలోని సిరిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ గుంటూరు. సోమయ్య తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో టి.అభిరానంద 978,పి.భవ్య మాధురి 969ప్రతమ సంవత్సరం ఎంపీసీలో కె. జీవన్ 450, ఆర్. మౌనిక 442సీఈసీ విభాగంలో కె. మహితి 449 అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సోమయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేణు, అధ్యాపకులు రామారావు, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌లో ఉత్తమ ఫలితాలు



మార్కులు సాధించిన విద్యార్థులు

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కుల జాత సృష్టించారని విద్యాసంస్థల ఛైర్మన్ వరదరెడ్డి తెలిపారు.ద్వితియ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఇందూరి.రశ్మిత 996ప్రథమ సంవత్సరంలో హాసిని 468, పశాంతిక రమ్య 468, సాత్విక్, తేజస్విని, రోహిత్, టి. తేజస్విని,ఉజ్వల్‌ప్రసన్నకువరి,యామిని, వినిషా, అంకిత, సాయితేజ 467 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో సాయిలక్ష్మి 435, శ్రావ్య 434, సుమేరా ముస్కాన్ 434, మేనక 433, శరణ్య, మేధ 433మార్కులు, ద్వితియ సంవత్సరం ఎంపీసీలో రశ్మిత 996, వెంకటలక్ష్మీతేజస్విని 995, కావ్య994, శ్రీవర్షిత993,అమూల్య993, జశ్విత 993, బైపీసీలో కార్తీక్ 994 మార్కులు సాధించారని తెలిపారు.వీరిని విద్యాసంస్థల ఛైర్మన్, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, డీజీఎం గోవర్ధన్ రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి విజయభాస్కర్‌రెడ్డి, డీన్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

ఇంటర్‌లో కల్లూరు విద్యార్థుల ప్రతిభ

కల్లూరు, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి) ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కల్లూరు పట్టణానికి చెందిన పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి స్టేట్ ర్యాంకులు సాధించారు. ప్రతిభ జూనియర్ కళాశాల నుంచి శిరసాని నవదీప్ ఇంటర్ ద్వితీయలో ఎంపీసీ (ఈఎం)లో 991 సాధించాడు. పి రమ్యస్ఫూర్తి 990, బైపీసీలో జి వర్షిణి 986 ఇంటర్ ప్రథమలో శ్రీకావ్య 456 స్టేట్ ర్యాంకు రాగా ప్రథమ సీఈసీలో పి నిహారిక 475 సాధించింది. గురుకుల బాలికల విద్యాలయంలో ఇంటర్ దితీయ ఎంఈసీ గ్రూపులో నందిని 966 మార్కులు సాధింగా, ఇంటర్ ప్రథమ ఎంఈసీలో హంసవర్షిని 473 మార్కులు సాధించింది. ప్రతిభ విద్యాసంస్థల అధినేతలు లక్కినేని ప్రసాద్, లక్కినేని రఘు ప్రిన్సిపాల్స్ జి నాగేశ్వరరావు, కనకదుర్గ, ఆర్ ప్రసాద్ అభినందించారు.

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంజిల్లా వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. ఈ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి.మానస 991, బి.గౌతమి 983, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.భవిత 989, ఏ.స్వాతి 983మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎం.స్రవంతి 437, వి.సాత్విక 436, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్.సంజన 466, షేక్.కరీష్మా 465మార్కులు సాధించారు. ఈ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో 26మందికి 25మంది(96.15 శాతం), ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 36మందికిగానూ 35మంది, మొదటి సంవత్సరం బైపీసీలో 32మందికిగానూ 31మంది, మొదటి సంవత్సరం ఎంపీసీలో 37మందికిగానూ 36మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ బత్తుల రమ, అధ్యాపక బృందం అభినందించింది.

గిరిజన కాలేజీ విద్యార్థుల ప్రతిభ

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వైరా మండలం ముసలిమడుగులోని తెలంగాణ గిరిజన బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో హవా చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీల్లో 65మందికిగానూ 53మంది విద్యార్థినులు(81.54శాతం) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీల్లో 57మందికిగానూ 49మంది(85.96శాతం)ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి.భార్గవి 985, బి.భవిత 950, జె.సౌందర్య 938మార్కులు సాధించారు. బైపీసీలో బి.లేఖనా 984మార్కులు, ఎస్.ప్రశాంతి 959, బి.మణి 957మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి.కీర్తన 449, బి.మనుష 447, బి.ఉమ 415, బైపీసీలో ఏ.మేఘన 415, బోడ కల్పన 404, బి.ప్రీతి 401మార్కులు సాధించారు. ఈ విద్యార్థినులను ప్రిన్సిపల్ డి.మాధవీలత, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలను ప్రిన్సిపల్ ఎల్.నవీనజ్యోతి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 77మందికిగానూ 40మంది, ద్వితీయ సంవత్సరంలో 84మందికిగానూ 44మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఆమె పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో మౌనిక 951, మానస 901, ఎంపీసీలో టి.సోమశేఖర్ 913, షేక్.పజుల్లా 905, గ్రీష్మా 900మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం హెచ్ఈసీలో ఎన్.మణి సంపన్న 491మార్కులు సాధించాడు. ఈ విద్యార్థులను ప్రిన్సిపల్ నవీనజ్యోతి, అధ్యాపకులు అభినందించారు.

పెనుబల్లిలో...

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 80మందికిగానూ 57 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలోనూ 80మందికిగానూ 34మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ యాకూబ్‌అలి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో వర్ధబోయి మోహన్‌ప్రియ 971మార్కులతో ప్రథమ స్థానం, వంగా స్పందన 950మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులను ప్రిన్సిపల్ యాకూబ్ అలి, అధ్యాపకులు అభినందించారు.

ముదిగొండలో...

ముదిగొండ: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో న్యూలక్ష్మీపురం



సున్నం మహేష్



వెంకట ఆంజనేయ

లోని కేజీబీవీ, ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం 89.1శాతం, ప్రథమ సంవత్సరంలో 86.2శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషలాఫీసర్ ఇందిరా తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శిలువ 914 మార్కులు, నాగశిరీష 895మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో పూజిత 956 మా ర్కులు, నాగమానస 935మార్కులు, ఇంటర్ ప్రథమ సం వత్సరం ఎంపీసీలో లక్ష్మి 380మార్కులు, బైపీసీలో స్నేహ 423మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 96మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 51మంది ఉత్తీర్ణులు కాగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 104మందికిగానూ 81మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

క్రాంతి కాలేజీ హవా

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థలకు చెందిన క్రాంతి జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో షేక్.సానియా 989/1000, షేక్.రియాజ్ 986/1000 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో బి.భాగ్యలక్ష్మి 943/1000, షేక్.నజీనా 920/1000, సీఈసీ విభాగంలో ఎం.గౌతమి 933/1000, ఎం.శ్రావణి 919/1000, హెచ్ఈసీలో ఎండీ.పరీనా 826/1000మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో షేక్.రూబీనా 432/440, ఎం.నాగస్రవంతి 423/440, బైపీసీలో తేజశ్రీ 389, సీఈసీలో షేక్.అప్షనా 394, షేక్.అప్షనాబేగం 389మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు అభినందించారు.

ఏన్కూర్‌లో..

ఏన్కూరు: ఏన్కూరు గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో తీర్థం శ్రీవెంకట ఆంజనేయ 468, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.మహేష్ 995 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. మొదటి ఏడాది ఎంపీసీలో 43మందికి 43 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 468 తీర్థం వెంకట ఆంజనేయ, హృతిక్ కుమార్ 467, జి.కళ్యాణ్ 466 మార్కులు సాధించారు. ద్వితీయ ఏడాదిలో ఎంపీసీలో 40మందికిగాను 39 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎస్.మహేష్995, కె.రోహిత్ 993, జి.వెంకటేష్ 988 మార్కులు సాధించారు. ద్వితీయ బైపీసీలో 21 మందికిగాను 21మంది ఉత్తీర్ణత సాధించారు.. కె.గోవర్ధన్ 988, కె.సిద్ధార్థ 987, ప్రథమ ఏడాది బైపీసీలో 34మందికిగాను 33మంది ఉత్తీర్ణత సాధించారు. . వీరిలో డి. రాఘవేంద్ర ,ఎస్. హరీస్‌లు 430, కెనాగవెంకట్, లిఖిల్ 429 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు.

మధిరరూరల్‌లో...

మధిరరూరల్: మండలంలోని కృష్ణాపురం వద్ద గల మహాత్మజ్యోతిబాపూలే బీసీ గురుకుల బోనకల్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ సత్తాచాటారు. మొదటిసంవత్సరంలో చరణ్ 468, సాయి467, త్రివిక్రమ్ 466, వేణు 466 మార్కులతో సత్తాచాటారు. ద్వితీయ మహేష్ 988, లక్ష్మణ్ 987, విశాల్ 984, రాము 984, వినోద్ 980 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ మన్నె సుష్మ తదితరులు అభినందించారు.

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాదిలో ఎంపీసీలో ఎం.వర్ష 982, తస్వీర్‌ఖాన్ 942, బైపీసీలో కె.నాగశ్రీతిక్ష923, ఇంటర్ మొదటి ఏడాది ఎంపీసీలో వై.కృత్తికా సాయి 453, బైపీసీలో లిహిత భరద్వాజ్ 428, ఒకేషనల్ సీఎస్ఈలో ఎ.గోవిందు 450 సాధించారు.

సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ఏడాదిలో 71శాతం ద్వితీయ ఏడాదిలో 74శాతం ఉత్తీర్ణతసాధించారు. ఇంటర్ ద్వితీయ ఏడాదిలో నెహా శ్రీ ఎంపీసీలో 987మార్కులు బైపీసీలో ఎం.రాణి 827 మార్కులు సాధించారు. మొదటి ఏడాది ఎంపీసీలో అనూషచౌదరి 465 మార్కులు సాధించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శాస్త్రి విద్యార్థులను అభినదించారు.

ఏన్కూర్‌లో....

ఏన్కూరు: ఏన్కూరు ప్రభుత్వకళాశాల విద్యార్థులు ఇంటర్‌ఫలితాల్లో విజయ పతాకం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరంలో 88శాతం, ప్రథమ సంవత్సరంలో 57శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఏడాది ఎంపీసీలో ప్రవళిక 957 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచింది. ప్రతిభచాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం తదితరులు అభినందించారు.

కారేపల్లిలో..

కారేపల్లి: ఇంటర్ ఫలితాల్లో మండలంలో బాలికలే ఆధిపత్యం సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కేజీబీవీ కళాశాలకు చెందిన ఎస్. వైశాలి ఎంపీసీలో 461మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ సంవత్సరంలో తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన ఎంపీసీ కి చెందిన దివ్యశ్రీ 984మార్కులుసాధించి టాపర్‌గా నిలిచింది. విద్యార్థులను ఆయా కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ అభినందించారు.

బోనకల్ 60 శాతం ఉత్తీర్ణత

బోనకల్ : బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో పి. అభిరాం 936, ఎంపీసీలో వి. లిఖిత 929 మార్కులు సాదించి కళాశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఫస్ట్ ఇయర్‌లో ఎస్. భార్గవ్ ఎంపీసీ గ్రూపులో 439, ఎస్‌కె. అఫ్రిద్ 419 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరిని కళాశాల అధ్యాపకులు అభినందించారు...

మధు విద్యార్థుల విజయకేతనం

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వైరాలోని మధు జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బి.శంతన్‌కుమార్ 460, తాతా సమత 435, తేజావత్ రమేష్ 429, బి.రమ్య 422, బత్తుల హర్షిత్‌కుమార్ 416, వసంత మానస 413మార్కులు, బైపీసీలో కె.ప్రసన్న 386, బి.నవీన్‌కుమార్ 375, సీఈసీలో జి.జోనాసెలిస్టినా 422, వి.మానస 421మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.గోపి 954, ఎం.దివ్యశ్రీ 929, బైపీసీలో ఏ.కేతన 934, సీఈసీలో ఏ.సాయినితిన్ 952మార్కులు సాధించారు. ఈ విద్యార్థులను మధు వి ద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ రంజిత్, ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, ట్రెజరర్ నర్మ ద, ప్రిన్సిపాల్స్ రాంబాబు, డీవీఆర్.చారి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న మధు కళాశాల బృందం

సత్తుపల్లిలో....

ఐపీఈ-మార్చిలో ఈ విద్యాసంవత్సరంలో మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో విజయభేరి మోగించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో (ఎస్‌బీఎస్) జూనియర్ ఇంటర్‌లో పలువురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు పొందినట్లు ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 52శాతం, ద్వితీయ సంవత్సరంలో 61శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. బైపీసీలో పఠాన్ సానియా (984), సీహెచ్.శ్రావ్య (945), ఎంపీసీలో జీ.సంధ్య, భూతమ్ కీర్తన (932) సాధించారు.



సానియా



శ్రావ్య

శ్రీ నారాయణ హవా...

ఇంటర్ ఫలితాలలో గుడిపాడు రోడ్‌లోని శ్రీ నారాయణ జూనియర్ కళాశాల హవా సృష్టించింది. ఎంపీసీలో సీహెచ్.ఆకాష్ (994), బీ.అజయ్ (991), ఎస్‌సీహెచ్.వరుణ్ (988), కే.సత్యవాణి (986), కే.గోవర్ధన్ (985), ఎంఈసీలో పీ.రత్నశేఖర్ 924మార్కులతో టౌన్‌ఫస్ట్ సాధించగా సీఈసీలో ఐ.సాయిమోహన్‌రావు (910)మార్కులు సాధించాడు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం.పునీత్‌సాయి (465) అభినయ్ (464), సీఈసీలో పర్సా సాయివివేక్ (464)సాధించారు. విద్యార్థులను చైర్మన్ ఎస్‌సీహెచ్.రామకృష్ణమాచార్య, డైరెక్టర్ మధుసూదనరెడ్డి, ప్రిన్సిపాల్స్ డీ.రాజాకృష్ణ, నవకుమార్ అభినందించారు.

విద్యాభారతి కళాశాలలో...

ఇంటర్ ఫలితాలలో స్థానిక విద్యాభారతి జూనియర్ కళాశాల విజయభేరి మోగించింది. ఎంపీసీలో డీ.కృష్ణకౌషిక్‌రెడ్డి (994), బైపీసీలో కే.గిరిజానివేదిత (992) సాధించి టౌన్ ఫస్ట్ సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. అదేవిధంగా పీ.సునేలీ, బీ.కీర్తన (987), యూ.ఆదిత్య (986), జీ.సందీప్ (985), ఎండీ.షంసున్నీషాబేగం, కే.శ్రావ్య (463), జే.అభినయశ్రీ (460), యూ.మౌనిక (420)లు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు.

గాయత్రీ కళాశాలలో...

ఎంపీసీ విభాగంలో 994మార్కులతో అనుమోలు కార్తీక, షేక్ సమీరలు టౌన్‌ఫస్ట్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదనరావు తెలిపారు. సీఈసీలో తెల్లం లక్ష్మీనారాయణ 962మార్కులు పొందగా మొదటి సంవత్సరంలో టౌన్‌ఫస్ట్, సెకండ్ వరుసగా భుక్యా చంద్రికాబాయ్ (466), జీ.పూజ్యశ్రీ (465)నిలిచారు. 30మంది 900మార్కులకు పైగా, 400కు పైగా 16మంది ఫలితాలు సాధించారు. డైరెక్టర్ జీ.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సీహెచ్.సుబ్బారావు, అధ్యాపక బృందం అభినందించింది.

శ్రీవాణీలో ర్యాంకుల పంట

ఇంటర్ ఫలితాలలో.. సీనియర్ ఎంపీసీలో కే.అశ్విత (994)టౌన్‌ఫస్ట్ కాగా ఆర్.జయరమ్యశ్రీ (993), పీ.గీతాశ్రీమాధురి (992), బైపీసీలో వీ.సింధు (990), లక్ష్మీప్రియాంక (988), జూనియర్ ఎంపీసీలో ఏ.చరణి (463), శ్రీవేణిక (461), ధాత్రి, మేఘనశ్రీ (460), బైపీసీలో ఎస్‌కే.జువేరియ తబుసమ్ (435) టౌన్‌ఫస్ట్ సాధించగా ఆర్.శ్రీలిఖిత (431), కే.లావణ్య, ఎస్.యశ్విత (427), సీఈసీలో వీ.ఉమానాగేశ్వరి (450)లు అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ పాల ప్రవీణ్‌రెడ్డి, యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

మధు విద్యాలయ 48వ వార్షికోత్సవం



చిన్నారికి బహుమతి అందిస్తున్న అట్లూరి వెంకటరమణ

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వైరాలోని మధు విద్యాసంస్థల 48వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త, రచయిత అట్లూరి వెంకటరమణ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 48సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మధు విద్యాసంస్థలను నేటి కాలానికనుగుణంగా నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిందని అభినందించారు. మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకనుగుణంగా అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అందుబాటులో ఉన్న ఫీజులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నామని వివరించారు. పూర్వ విద్యార్థిని డాక్టర్ జెమ్మీ కొమ్మినేని జూమ్ మీట్ ఆన్‌లైన్ ద్వారా పాఠశాల ప్రాముఖ్యత గురించి వివరించింది. సీనియర్ మేనేజర్ అనురాగ్ నేటి విద్యలో సాంకేతికపై వివరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాసంస్థల ట్రెజరర్ మల్లెంపాటి నర్మద, ఉపాధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీలు మల్లెంపాటి ప్రసాదరావు, రామారావు, ప్రిన్సిపాల్స్ ఎస్.రాంబాబు, డీవీఆర్.చారి, ఎస్.రాజేంద్రప్రసాద్, మాదాసు ఆల్విన్‌బాబు, కాటేపల్లి సౌజన్య పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మధిరటౌన్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని పలువురు ఉద్యోగ జేఏసీ నాయకులు కోరారు. మంగళవారం పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఖమ్మంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మధిర టీఎన్జీవోఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ మధిర యూనిట్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, చంద్రన్న, సంజీవరావు, కృష్ణమూర్తి, జమీల్ అహ్మద్, నాగలక్ష్మి, కవిత, కాంతమ్మ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు: ఎంపీవో

కారేపల్లి, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మండలంలో 41 గ్రామపంచాయతీలలో వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎక్కడ కూడా తాగునీటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీవో రవీంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేతిపంపులు పని చేయని చోట వెంటనే వాటికి మరమ్మతులు చేసి24గంటల్లోనే అందుబాటులో ఉంచుతున్నట్లు ఎంపీవో తెలిపారు.

స్థానిక సమస్యలపై ఉద్యమం

కొణిజర్ల, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యలపై ఈనెల 28న మండలకేంద్రంలో మహాధర్నా, ప్రదర్శన ఉంటుందని ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రసాద్, హరిచంద్, వేల్పాద్రి, వెంకటేశ్వర్లు, కనకయ్య, బాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భూభారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

» రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ముదిగొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రైతు భూసమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ముదిగొండలోని నవతేజ పంక్షన్‌హాల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఆర్వో పద్మశ్రీ భూభారతి చట్టంపై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ రైతుల కోసం వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలుచేస్తుందని, ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు పరిష్కారం ఈ చట్టం ద్వారా దొరుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, వ్యవసాయశాఖ ఏడీఏ విజయ్‌చంద్ర, మండల స్పెషలాఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఏవో వేణు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాయల నాగేశ్వరరావు

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా సాయికుమార్



ఎర్రుపాలెం, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామమైన కండ్రిక గ్రామానికి చెందిన వేజండ్ల సాయికుమార్ అలియాస్ వీఎస్కే జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయంసాధించి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనప్రత్యర్థి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి సంతోష్‌పై 7,700 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఖమ్మంజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వేజండ్ల సాయికుమార్ ఎన్నికైనట్టు నేషనల్ యూత్ కాంగ్రెస్ చీప్ ఉదయభాను మంగళవారం ఫలితాలు ప్రకటిచారు. విద్యార్థి నాయకుడిగా అంచలంచలెగాఉ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడిగా వీఎస్కే ఎదిగారు. వీఎస్కే ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనతికాలంలోనే పార్టీ పెద్దల మనసుగెలిచి యువజన కార్యకర్తల్లోమంచి పేరు సంపాదించాడు. డిప్యూటీ సీఎం భట్టి ప్రధాన అనుచరుడిగా , భట్టీ సతీమణి మల్లు నందినికి అత్యంత సన్నిహితుడిగా వీఎస్కే పేరొందాడు. తన గెలుపునకు కృషిచేసిన డీసీఎం భట్టీ విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా యువజన కార్యకర్తలకు సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఏన్కూరు వ్యవసాయ మార్కెట్‌లో విచారణ

ఏన్కూరు, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ఆదాయం ఒక్కసారిగా తగ్గడంపై మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ వి.పద్మావతి గోప్యంగా విచారణ చేపట్టినట్టు తెలుస్తుంది. సోమవారం వ్యవసాయమార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. కార్యాలయంలోని మధ్యాహ్నం నుంచి రాత్రి 9గంటల వరకు విచారణ చేశారు. ఇటీవల ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు వ్యవసాయమార్కెట్‌లో అక్రమాలు జరుగుతున్నాయని, జీరోదందా జరుగుతుందని, గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులకు ట్రేడర్లుగా అవకాశం ఇస్తున్నారని ఫిర్యాదు చేశాడు. దీంతోపాటు ఇటీవల మార్కెట్ యార్డులో తూకాల్లో మోసాలు జరుగుతున్నాయని రైతులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు చర్చలు జరిపి రైతులను శాంతింపచేశారు. అన్ని విషయాలపై డీడీ విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. ఈవిచారణలో సంబంధిత అధికారులను మందలించినట్లు వినికిడి.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వేంసూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని మర్లపాడు-రాయుడుపాలెం గ్రామాల మధ్య మంగళవారం చోటుచేసుకుంది. తిరుపతి విజయ్(17)అనే యువకుడితోపాటు మరో ముగ్గురు సత్తుపల్లి మండలం గంగారం నుంచి వ్యాన్‌లో డీజే బాక్సులను తీసుకొని కొండెగట్ల గ్రామానికి వెళ్తుండగా, మర్లపాడు-రాయుడుపాలెం గ్రామాల మధ్య అదుపు తప్పి వ్యాన్ బోల్తా పడింది. వెనుక డీజే బాక్సులపై కూర్చొన్న విజయ్ వ్యాన్ బోల్తాపడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ఈమేరకు వేంసూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే వేంసూరు నుంచి మర్లపాడు వెళ్తున్న టీవీఎస్ మోపెడ్‌ను వెనుకనుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తున్న వేంసూరుకు చెందిన వేల్పుల అబ్రహంకు తీవ్రగాయాలయ్యాయి. అబ్రహంను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వాటర్ ట్యాంకర్ వితరణ

బోనకల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం ప్రజల కోసం రూ. 2.25 లక్షల విలువ చేసే వాటర్ ట్యాంకర్‌ను నల్లపనేని సీతారాం ప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీదేవి, కుమారుడు వంశీ, కుమార్తె సౌందర్యలు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల కోసం నిస్వార్థంగా దాతృత్వం చేయడం అభినందనీయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర సుధాకర్, కాకాని హనుమంతరావు, బత్తినేని తిరుపతయ్య, మురళీకృష్ణ, సాధినేని హన్మంతరావు, పొన్నం సతీష్, పోతినేని నర్సింహారావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

వైరా, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ నివారణపై ఈ ర్యాలీ చేశారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ కాలేజీ విద్యార్థినులు నేహా, అఖిల, భవాని, సలోని, అక్షిత పాల్గొన్నారు.

సివిల్స్‌లో కల్లూరు వాసి ప్రతిభ



నాగరాజు

కల్లూరు, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి) కల్లూరు మండల పరిధిలోని వాచ్యానాయక్‌తండ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బానోతు నాగరాజు బుధవారం ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 697 ర్యాంకును సాధించాడు. మండల పరిధిలోని వాచ్యానాయక్‌తండ గ్రామానికి చెందిన నాగరాజు సామాన్య రైతు కుటుంబానికి చెందిన తండ్రి పంతులు కష్టపడి పనులు చేస్తూ తన కుమారుడిని పట్టుదలగా చదివించాడు. ప్రాథమిక విద్యను పాలేరు నవోదయలో 6 నుంచి 10 వరకు చదివి, ఆ తరువాత ఇంటర్ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. బీటెక్ హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం ఇందిరా నేషనల్ ఓపెన్ యూనివర్శిటీలో ఎంఏ పూర్తి చేసిన, తరువాత సివిల్స్‌పై నాగరాజు దృష్టి పెట్టాడు. ఆ క్రమంలో పట్టు వదలకుండా సివిల్స్ పరీక్షలకు చదివి తన ప్రతిభను కనబరిచి ర్యాంకు సాధించాడు.

నిత్యావసరాల అందజేత

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ఆర్థికభారంతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబాన్ని ఓ ఎన్ఆర్ఐతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లోని దాసరి రోగయ్య, చుక్కమ్మ దంపతుల ముగ్గురు ఆడపిల్లలు అదేకాలనీలోని ఎంపీపీఎస్‌లో చదువుతున్నారు. ఈ క్రమంలో ముందస్తు బడిబాటలో భాగంగా ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ ఆ ముగ్గురు చిన్నారుల ఇంటికి వెళ్లి ఆర్థిక పరిస్థితిని గమనించాడు. ఎన్ఆర్ఐ మిత్రుడు గాదె ప్రభాకరరెడ్డికి విషయం తెలపగా తక్షణ సహాయంగా రూ.5వేలతో పాటు తానుసైతం 50కేజీల బియ్యం, పప్పులు, నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకుని ఆదుకున్న వారిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లిలో ముందస్తు బడిబాట

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు మౌళిక వసతులు, మధ్యాహ్న భోజనాన్ని వివరిస్తూ ముందుస్తు బడిబాట కార్యక్రమాన్ని సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్‌తో పాటు పరిసర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ చిన్నారులు, వారి తల్లీదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల యొక్క ఆవశ్యకతను వివరించి పాఠశాలలో చేరేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్‌రెడ్డిఉపాధ్యాయులు లాల్ అహ్మద్, కంభంపాటి వెంకటేష్, నరసింహా, శేషుకుమార్, విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కారేపల్లి, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మంగళవారం సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి కె.నరేందర్ అధ్యక్షతను జరిగిన ధర్నాలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్‌లకు వినతిపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యానారాయణ, వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, రేగళ్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సభలను జయప్రదం చేయాలి

బోనకల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో ఈ నెల 25 నుంచి 27వరకు జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా మహాసభలో పలు కీలక తీర్మానాలు చేస్తారని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశాంత్, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, గుగులోతు నరేష్, గార్లపాటి రమేష్, మర్రి సాయి, బంక శ్రీను, బాబు తదితరులున్నారు.